క్లుప్తంగా

పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నెల్లూరు సిటీ: నగరంలోని 29వ డివిజన్ మహాత్మాగాంధీనగర్‌లో పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపనను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదివారం నిర్వహించారు. టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దొడ్డపనేని రాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీకి చెక్కు అందజేత



నెల్లూరు(అర్బన్): ఎల్ఐసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు బియ్యాన్ని పంపిణీ చేసేందుకు అవసరమైన రూ.10,500 మేర చెక్కును సంస్థ సిటీ బ్రాంచ్ – 2 మేనేజర్ జనార్దన్‌కు ఏఓఐ నేతలు శనివారం అందజేశారు. ఏఓఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, నేతలు మేకల నరసింహరావుయాదవ్, హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి



అనుమతి పత్రాలను పరిశీలిస్తున్న సీఐ రాంబాబు

మనుబోలు : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పొదలకూరు సీఐ రాంబాబు నిర్వాహకులకు సూచించారు. మనుబోలు మండల కేంద్రంలోని పలు కూడళ్లలో నెలకొల్పిన గణనాథుల మండపాలను ఆయన ఆదివారం తనిఖీ చేశారు. అనుమతులు తీసుకున్నారా? అని పరిశీలించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై ఎంఎస్ రాకేష్, ఏఎస్సై తిరుపాల్, కానిస్టేబుళ్లు మాధవరావు, రాజగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గడ్డివామి దగ్ధం

- రూ.1.2 లక్షల నష్టం



దగ్ధమవుతున్న గడ్డివామి

మనుబోలు : మండల పరిధిలోని పిడూరు మిక్స్‌డ్ కాలనీలో ప్రమాదవశాత్తు ఆదివారం ఓ గడ్డివామి దగ్ధమైంది. కాలనీకి చెందిన వలిపి మునిస్వామి పశువులు మేపుకుంటూ పాల విక్రయం ద్వారా జీవనం సాగిస్తారు. పశువుల మేత కోసం రూ.1.20 లక్షలు వెచ్చించి 20 ఎకరాల గడ్డిని కొనుగోలు చేసి ఇంటి పరిసరాల్లో గడ్డివామి వేసుకున్నారు. ఏమి జరిగిందో ఆదివారం హఠాత్తుగా గడ్డివామిలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న గూడూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే గడ్డివామి పూర్తిగా దగ్ధమవడంతో రైతు పూర్తిగా నష్టపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని మునిస్వామి కోరుతున్నారు.


వ్యసనాలకు బానిసలై చోరీలు

- ముగ్గురు నిందితుల అరెస్ట్



కోవూరు : మండలంలోని పోతిరెడ్డిపాళెం వద్ద దాబాలో జరిగిన చోరీ కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు కోవూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ సుధాకర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. నెల్లూరు రంగనాయకులపేటకు చెందిన షేక్ సుబహాన్, వెంకటేశ్వరపురం భగత్‌సింగ్ కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ సమద్, షేక్ అబ్దుల్ వహిద్ చెడు వ్యసనాలకు బానిసలై చోరీలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో మోటార్ సైకిళ్లను చోరీ చేసి పోతిరెడ్డిపాళెం వద్ద ఉన్న దాబాలో ఏసీ, ఫ్యాన్లు, మైక్రో ఓవెన్, ఇన్వర్టర్, బ్యాటరీ, సీసీ కెమెరాలు, వంటగది సామగ్రిని చోరీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నాలుగు బైక్‌లతో పాటు చోరీ చేసిన సామగ్రిని రికవరీ చేసినట్లు తెలియజేశారు. ఎస్సై వై.రంగనాథ్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

జై.. జై.. గణేశా



శివాజీ సెంటర్‌లో..




ముత్యాలపాలెంలో..



పాత జెడ్పీ కార్యాలయ సమీపంలో..



రామలింగాపురం సెంటర్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడి విగ్రహం




పెద్ద పోస్టాఫీస్ సెంటర్‌లో..

- భక్తిశ్రద్ధలతో వినాయక చవితి
- సింహపురిలో కోలాహలం

నెల్లూరు(బృందావనం): వినాయక చవితి పర్వదినాన్ని నగరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని వివిధ కూడళ్లలో బొజ్జ గణపయ్యలను ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తులు దర్శించుకొని తన్మయత్వం చెందారు. ప్రసాదాలు తదితరాలను పంపిణీ చేశారు. ఉట్టి మహోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు.

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి పూజలు చేశారు. మేయర్ స్రవంతి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మేనేజర్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

- క్రాంతినగర్‌లోని శివకేశవులు దేవస్థానం వద్ద గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కొండా బలరామిరెడ్డి, రాధిక, డాక్టర్ అనపల్లి సతీష్‌రెడ్డి, డాక్టర్ నిషితారెడ్డి, కొండా ఈశ్వర్‌రెడ్డి, గంగపట్ల సందీప్‌రెడ్డి, చైతన్యరెడ్డి, రాటకొండ యశ్వంత్‌నాయుడు, నాగప్రసన్న, శరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాలాజీనగర్‌లోని మెయిన్ రోడ్డులో..

- బాలాజీనగర్‌లోని మెయిన్ రోడ్డులో గల ఏటీఎం సెంటర్ వద్ద 18 అడుగుల మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. అయోధ్య శ్రీరామమందిరం, ధనుస్సును సంధిస్తున్న రామచంద్రుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 53, 54వ డివిజన్ల పరిధిలో గల విజయ డెయిరీ, పునరావాసకాలనీ, గాంధీ గిరిజన కాలనీ, జనార్దన్‌రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. లక్ష్మీవీధిలో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు భారీ వినాయక విగ్రహాన్ని భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. అన్నదానాన్ని నిర్వహించారు.



క్రాంతినగర్‌లో..



బారకాస్ సెంటర్‌లో..



లక్ష్మీవీధిలో..



పెద్దబజార్ సెంటర్‌లో..



బీవీనగర్ సెంటర్‌లో..



కార్పొరేషన్ కార్యాలయంలో..



చంద్రమౌళినగర్‌లో..

మహిళలకు భద్రత కల్పనలో విఫలం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): మహిళలకు ఉపాధి, భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు మస్తాన్‌బీ, నగర కమిటీ సభ్యులు పద్మ ఆరోపించారు. నగరంలోని 53వ డివిజన్లో సీపీఎం మహిళా శాఖ మహాసభను నిర్వహించారు. వెంకటేశ్వరపురం సెంటర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆదివారం ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. గాంధీ గిరిజన కాలనీ నుంచి వెంకటేశ్వరపురం సెంటర్‌కు ప్రజలు వచ్చేందుకు వీలుగా అండర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. మహిళల సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణను రూపొందిస్తామని ప్రకటించారు. బాలాజీనగర్‌లో అక్టోబర్‌లో నిర్వహించనున్న పార్టీ నగర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యుడు మూలం ప్రసాద్, శాఖ కార్యదర్శి మహ్మద, నరసింహ, మంజుల, షకీల, లక్ష్మి, పద్మ, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

భక్తిశ్రద్ధలతో వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం





నెల్లూరు(బృందావనం): మూలాపేట బ్రాహ్మణవీధిలోని గురునిలయంలో వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. తొలిరోజు సంప్రదాయంగా వెంకయ్యస్వామి నామ సంకీర్తనతో భిక్షాటన కార్యక్రమాన్ని నగర వీధుల్లో నిర్వహించారు. గురునిలయ నిర్వాహకుడు మాకాని గోపీచంద్ పర్యవేక్షణలో పెంచలయ్య, పద్మ, లీలావతి తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. పెన్నబద్వేలుకు చెందిన భజన బృంద ఆధ్వర్యంలో నామసంకీర్తన.. బాలాజీనగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి ఆధ్వర్యంలో భజనను నిర్వహించారు.

వక్ఫ్ ఆస్తుల రక్షణకు ఏకం కావాలి

నెల్లూరు(బృందావనం): కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న వక్ఫ్ చట్టం ముస్లిం సమాజ ప్రగతికి గొడ్డలిపెట్టు అని పలువురు నేతలు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన కొత్త వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిద్దామనే అంశంపై అవగాహన సభను కోటమిట్ట షాదీమంజిల్లో భారత రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సభకు మౌలానా మొహ్మద్ ఇలియాజ్ అధ్యక్షత వహించారు. హైదరాబాద్‌కు చెందిన హజరత్ మౌలానా సయ్యద్ వామిజ్, మహమ్మద్ ఆరిజ్, నేతలు సయ్యద్ నవీద్ అహ్మద్, అబ్దుల్ కరీమ్, అబూబకర్, అన్వర్‌బేగ్, మౌలానా సుహేబ్, మైనార్టీ నేతలు ఆసిఫ్‌పాషా, సర్దార్, అబ్దుల్ ఘనీ, తదితరులు పాల్గొన్నారు.



ఏసీ స్టేడియంలో వైద్యశిబిరం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వైద్య శిబిరాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎండోక్రైనాలజిస్ట్ నిషితారెడ్డి హాజరయ్యారు. అనంతరం 300 మంది వాకర్స్‌కు ఆర్బీఎస్, హెచ్‌బీఏ 1సీ, థైరాయిడ్ పరీక్షలను జరిపారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్బరాజు, సెక్రటరీ స్వర్ణ రమేష్‌బాబు, కోశాధికారి జయదేవ్, అసోసియేషన్ వ్యవస్థాపకుడు మేకల నరేంద్రరెడ్డి, చింతల అమరేంద్రరెడ్డి, సభ్యులు డాక్టర్ అంకిరెడ్డి, డాక్టర్ సత్యనాథ్, జుల్ఫికర్ అలీ, ప్రసాద్, పొన్నం రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ నిషితారెడ్డికి సత్కారం

మర్యాదపూర్వకంగా..

నెల్లూరు(దర్గామిట్ట): ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ నేతలు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పేరూరి ప్రదీప్, సెక్రటరీ వెంకటేశ్వర్లు, అయితా భాస్కర్, అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అర్జీలను అందజేయండి

నెల్లూరు(బారకాసు): నగరంలో నెలకొన్న సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను సోమవారం స్వీకరించనున్నామని కమిషనర్ సూర్యతేజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో గల కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనంలో అర్జీలను ఉదయం పది నుంచి మధ్యాహ్నం వరకు స్వీకరించనున్నామని చెప్పారు.

15న అండర్ - 14 క్రికెట్ జట్టు ఎంపిక

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా అండర్ – 14 క్రికెట్ జట్లను ఈ నెల 15న ఎంపిక చేయనున్నామని క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నిఖిలేశ్వర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ సొంత క్రికెట్ కిట్, డ్రస్ కోడ్, ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని కోరారు.

వరద బాధితులకు నిత్యావసర సామగ్రి



నెల్లూరు(బృందావనం): విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం 500 దుప్పట్లు, ఐదు వేల వాటర్ బాటిళ్లు తదితర నిత్యావసర సామగ్రిని ప్రత్యేక వాహనంలో ఆదివారం తరలించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మహేష్ ఆధ్వర్యంలో శ్రీపరంజ్యోతి మానవ సేవా సమితి, నెల్లూరు నగర శాఖ అక్షజ్ దాసాజీ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని జరిపారు. రమణయ్య, భారతి, కిశోర్, సుధాకర్, ప్రసన్న పాల్గొన్నారు.

మట్టి ట్రాక్టర్ల పట్టివేత

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు శనివారం పట్టుకున్నారు. వివరాలు.. సంగం మండలం నుంచి బుచ్చిరెడ్డిపాళెంలోని పలు ప్రాంతాలకు అక్రమంగా మట్టి తరలిస్తున్నారన్న సమాచారంతో బుచ్చి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు నిఘా ఉంచారు. శనివారం వేకువజామున అనుమతుల్లేకుండా మట్టి లోడు చేసుకుని వస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

నెల్లూరు(అర్బన్): వృద్ధులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని పీహెచ్‌పీ గౌరవాధ్యక్షుడు జయప్రకాష్ పేర్కొన్నారు. బుజబుజనెల్లూరులోని ఆస్థాన సిస్టియా వృద్ధాశ్రమానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ రసూల్, పీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, విశ్రాంత ఏఎస్సై మహబూబ్‌బాషా, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుభాన్, రాజేష్, షబానా, ఆశ్రమ నిర్వాహకుడు ఆసిఫ్ పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులను అందజేస్తున్న నేతలు

వేదగిరిలో విశేష పూజలు

నెల్లూరు సిటీ: స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తిరుప్పావై సేవ, అభిషేకాలు తదితరాలను ఆదివారం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ప్రధానార్చకుడు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో జరిపారు. ఇన్‌చార్జి ఈఓ సు. దీర్ తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జన సందడి



నగరంలోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన సమీపంలో గల గణేశ్ ఘాట్ వద్ద నిమజ్జన సందడి నెలకొంది. గణేశ్ ఘాట్‌తో పాటు రంగనాయకులపేటలోని పెన్నా తీరంలో నిమజ్జనానికి భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లను ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు.

– నెల్లూరు(బృందావనం)



శశిరబాబు మృతికి సంతాపం

నెల్లూరు(అర్బన్): తుమ్మలపెంట పీహెచ్‌సీ పరిధిలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాజవరపు శశిరబాబు హఠాన్మరణం చెందడంపై ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (హంస) జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, జనరల్ సెక్రటరీ కమల్‌కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. హంస కావలి తాలూకా అధ్యక్షుడు సోమేశ్వరరావు, సెక్రటరీ లక్ష్మీనరసయ్య, నేతలు స్టీఫెన్‌కుమార్, శ్రీధర్ తదితరులు నివాళులర్పించారు.